ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:25.05.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న సంకల్పంతో దేశం సంఘటితమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు ఆకాశవాణి ద్వారా ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించారు.
2. సంగారెడ్డి జిల్లా గ్రామీణ మహిళలు డ్రోన్ ద్వారా వ్యవసాయ పనులు చేపట్టి నూతన విప్లవానికి నాంది పలికారని ప్రధానమంత్రి అన్నారు.
3. యోగా జీవన విధానాన్ని మారుస్తుందని, ఇప్పటివరకు యోగాకు దూరమైనవారు ఇప్పుడు యోగాతో అనుసంధానం కావాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. వచ్చే నెల 21 న విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో పాల్గొనే అవకాశం తనకు కలిగిందని చెప్పారు.
4. శ్రీశైలం ఎడమగట్టు కాలువ మార్గాన ఉన్న భూమిని డెన్మార్క్ సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేయిస్తామని నీటిపారుదల, శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

...............................................

మన్ కీ బాత్

ఉగ్రవాదాన్ని అంతం చేయడం దేశంలోని ప్రతిపౌరుడి సంకల్పమని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం సంఘటిత మైందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా మన సైన్యం సరిహద్దు దాటి ఉగ్రవాద స్థావరాలను ధ్వసం చేయడలో అద్భుతమైన పరాక్రమం ప్రదర్శించి దేశాన్ని ఉన్నతంగా నిలిపిందని అన్నారు. ఉగ్రవాదవ్యతిరేక పోరాటం

గా మనం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త నమ్మకాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందని చెప్పారు. ఆకాశవాణి ద్వారా ఈరోజు ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ప్రసంగించారు. .

బైట్

ఆపరేషన్ సింధూర్ అంటే కేవలం ఒక సైనిక మిషన్ కాదని, అది మన సంకల్పం, ధైర్యాలకు ప్రతీక అని, మారుతున్న భారత దేశ ముఖచిత్రమని ప్రధాన మంత్రి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశమంతటా భక్తిభావం నింపిందని, త్రివర్ణ పతాకలు చేపట్టి సైన్యానికి అభినందనలు తెలియచేయడానికి పల్లెల నుంచి మహా నగరాల వరకు కదలి వచ్చాయని చెప్పారు . ఆపరేషన్ సిందూర్ విజయం ప్రజలను ఎంతో ప్రభావితం చేసిందని, సైన్యంలో వలంటీర్లుగా చేరేందుకు ఎందరో యువకులు ముందుకు వచ్చారని అన్నారు.

బైట్

మన్ కీ బాత్ –మావోయిస్టు ప్రభావిత

మావోయిస్టుల ప్రభావంతో చాలా గ్రామాలు బస్సు సదుపాయానికి దూరంగా ఉండేవని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని ప్రధాన మంత్రి చెప్పారు. మావోయిజానికి వ్యతిరేక సామూహిక పోరాటంతో అలాంటి ప్రాంతాలకు కూడ ప్రాథమిక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయంటూ, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కాటేఝరి గ్రామాన్ని ఉదహరించారు. అ ఊరికి మొదటిసారిగా చేరుకున్న బస్సుకు స్థానికులు డప్పులతో స్వాగతం పలికారని చెప్పారు. బస్సు రాకతో తమ జీవితం సుఖవంతంగా సాగుతుందని గ్రామస్తులు చెబుతున్నారని అన్నారు.

**డ్రోన్ దీదీ**

గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా మారి వ్యవసాయంలో నూతన విప్లవాన్ని తీసుకువస్తున్నారని, తెలంగాణాలోని సంగారెడ్డి మహిళలు అందుకు నిదర్శనమని నరేంద్రమోదీ అన్నారు. సంకల్పానికి సాంకేతిక పరిజ్ఞానం తోడైతే ఏదైనా సాధించవచ్చని

నిరూపించారని అన్నారు. ఆ మహిళలు డ్రోన్ ల సహాయంతో 50 ఎకరాల విస్తీర్ణంలో మందుల పిచికారీ పనిని నిర్వహించారు. వారు డ్రోన్ ఆపరేటర్లుగానే కాక స్కై వారియర్స్ గా గుర్తింపు పొందారని అభినందించారు.

**బైట్**

వచ్చే నెల 21న జరిగే యోగా దినోత్సవాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని..... యోగా జీవన విధానాన్ని మారుస్తుందని, ఇప్పటిదాకా యోగాకు దూరంగా ఉన్నవారు దానికి అనుసంధానం కావాలని పిలుపునిచ్చారు. పదేళ్ల క్రితం 2015 జూన్ 21న ప్రారంభమైన యోగా దినోత్సవం ఎంతో ఆదరణ పొందుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర అనే కార్యక్రమం ప్రారంభించిందని, విశాఖపట్నంలో జరిగే 'యోగదినోత్సవం'లో పాల్గొనే అవకాశం తమకు లభిస్తోందని ప్రధాన మంత్రి వెల్లడించారు. దేశంలోని కొన్ని సంస్థలు కార్యాలయంలోనే యోగా సాధన కోసం ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేయడం, కొన్ని స్టార్టప్‌లు యోగా కోసం కొంత సమయం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి యోగా నేర్పించడానికి సిద్ధం కావడం ఆనందాన్ని ఇస్తోందని అన్నారు..

బైట్

**<u>మన్ కీ బాత్</u>**

యోగాతో పాటు ఆయుర్వేదాన్ని మరింత అభివృద్ధి చేయవలసి ఉందని ప్రధాని మంత్రి అన్నారు. నిన్ననే అంటే ఈ నెల 24 న దీనిపై ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ తులసీభాయ్ సమక్షంలో అవగాహన పత్రాలపై సంతకాలు జరిగాయని గుర్తు చేశారు. దీంతో ఆయుష్ ప్రపంచ వ్యాప్తంగా మరింత మందికి చేరేందుకు వీలువుతుందని అన్నారు.

**మన్ కీ బాత్ పేపర్ వేస్ట్**

భూమిపై పేరుకు పోతున్న వ్యర్థాల్లో సుమారు పావువంతు కాగిత సంబంధిచనవేనని, ఇళ్లలో, కార్యాలయాల్లో పేరుకుపోతున్న కాగితాలను రీసైక్లింగ్ చేసే ప్రక్రియ ఊపందుకోవడం

సంతోషదాయకమని ప్రధాని అన్నారు. విశాఖపట్నం, గురుగ్రామ్ వంటి అనేక నగరాల్లో స్టార్టప్‌లు పేపర్ రీసైక్లింగ్ లో వినూత్న పద్ధతులను అవలంబిస్తున్నాయని తెలిపారు.

బైట్

మన్ కీ బాత్

దేశాభిమానాన్ని పెంచుకోవాలని, దేశీయ ఉత్పత్తు కొనుగోలుకు ప్రాధాన్యం ఇద్దామని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. దేశీయ కళాకారులు చేతిలో తయారైనవాటినే బహుమతి అందచేయాలని సూచించారు. ఇది కేవలం ఆర్థిక స్వావలంబనే కాదని, దేశనిర్మాణంలో భాగస్వామ్యం కూడ అని అన్నారు.

బైట్

**తేనెటీగ దినోత్సవం**

ఇటీవల జరుపుకున్న 'ప్రపంచ తేనెటీగల దినోత్సవం ' గురించి ప్రస్తావిస్తూ, పదకొండేళ్లుగా దేశంలో తీపి విప్లవం నెలకొందని అన్నారు. తేనె ఉత్పత్తిలో మన దేశం ప్రపంచ దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. పది, పదకొండేళ్ల క్రితం ఏటా 70 నుచి 75 వేల మెట్రిక్ టన్నులు గల తేనె ఉత్పత్తి నేటికి 60 శాతం పెరుగుదలతో సుమారు లక్షా పాతిక వేల మెట్రిక్ టన్నులకు చేరిందని గుర్తు చేశారు.

**బైట్**

**మన్ కీ బాత్ –ఖేల్ ఇండియా**

ఇటీవల బిహార్ కేంద్రంగా జరిగిన ఖేలో ఇండియాలో పాల్గొన్న క్రీడాకారులకు, ముఖ్యంగా మూడు విజేత రాష్ట్రాలు మహారాష్ట్ర, హరియాణా, రాజస్థాన్‌లకు అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రధాని చెప్పారు.

**ఎం కె బి రియాక్షన్**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన

బైట్స్.....

---

**సంగారెడ్డి స్పందన**

డ్రోన్ దిధీ.....కిసాన్ డ్రోన్ అపరేటరలను... ప్రధానమంత్రి స్కై వారియర్లుగా సంబోధించడం సంతోషంగా ఉందని సంగారెడ్డి జిల్లా డ్రోన్ దీదీలు పేర్కొన్నారు. జిల్లాలోని 10 మండలాల నుండి 54 మంది మహిళా సంఘ సభ్యులు డ్రోన్ల నిర్వహణలో శిక్షణ పొందారు. జిల్లాలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన డ్రోన్ దీదీ నాగలక్ష్మి మాట్లాడుతూ.... డ్రోన్ల నిర్వహణతో తమకు ఆదాయం లభిస్తుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ కూడా హర్షం వ్యక్తం చేశారు.

బైట్ .

పిటిసి- సంగారెడ్డి

**అనౌన్స్ మెంట్**

**ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తుంది.**

**ఎస్ ఎల్ బి సి సొరంగం**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ మార్గాన ఉన్న భూమిని డెన్మార్క్ సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేయిస్తామని నీటిపారుదల, శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. డెన్మార్క్ నుంచి హెలికాప్టర్ ను తెప్పించి, 44 కిలోమీటర్ల భూమిని ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ సర్వే చేయిస్తామని చెప్పారు.

పిటిసి